### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ పై చర్యలు తీసుకోండి..

# మంత్రి పువ్వాడకు టీఎన్జీఓస్ ఫిర్యాదు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ బి.వెంకటేశ్వర్లు సిబ్బందిని వేధింపులకు గురిచేయడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషిస్తున్నారనీ, అదేవిధంగా ఉద్దేశ్య పూర్వకంగా టీఎన్జీవో లీడర్లకు వేసిన డిప్యుటేషన్‌లను రద్దు చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో వైద్య శాఖ ఉద్యోగులతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం విడిఓఎస్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను కలిసి మంత్రి అజయ్ కుమార్ ను కోరారు. తక్షణమే ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్న సూపరిండెంట్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్య విన్న మంత్రి పువ్వాడ వెంటనే స్పందించి అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాల్సిందిగా ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో టీఎన్జీవో జిల్లా పక్షాన అఫ్జల్ హసన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వకంగానే టీఎన్జీవో లీడర్లను ఇబ్బంది పెట్టే అధికారులను ఉపేక్షించేది లేదన్నారు. సూపరిండెంట్‌కు కొమ్ముకాస్తున్న కొంతమంది ఉద్యోగులపై సంఘ పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు, డిసిహెచ్ఎస్ ఏడి శ్రీనివాస్, హాస్పిటల్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఫిరంగి శ్రీను, హబీబ్, మహిళావిభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న,మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్దా రామకృష్ణ, ఖాసీం,నారాయణ,ఆర్.ఎన్.ప్రసాద్,రత్నాకర్, సాయికృష్ణ, డీఈఓ శ్రీను పాల్గొన్నారు.